TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 79 శుక్రవారం, ఏప్రిల్ 17, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# కుటుంబ సర్వే

## డేటా వెల్లడించిన ప్రభుత్వం.

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. బుధవారం రాత్రి మంత్రులు సర్వేకు సంబధించిన పూర్తి వివరాలను విడుదల చేశారు. ఇవి ప్రజలకు అందుబాటులో ఉండేలా. ఇక సర్వేలోని వివరాలు చూసుకుంటే..రాష్ట్రవ్యాప్తంగా కోటి 12 లక్షల 36 వేల 849 కుటుంబాలను (97.10) సమగ్ర సర్వే చేసి మొత్తం 3 కోట్ల 55 లక్షల 50 వేల 759 మంది జనాభా వివరాలను ప్రభుత్వం సేకరించింది. ప్రభుత్వ కులగణన లెక్కల ప్రకారం రాష్ట్రం జనాభాలో అత్యధిక శాతం బీసీలు ఉన్నట్టు తెలుస్తోంది.వివిధ సామాజిక వర్గాల జనాభా వివరాలు చూసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనాభాలో బీసీలు -- 56.36 శాతం మంది ఉండగా, ఎస్సీలు -- 17.42 శాతం , ఎస్టీలు -- 10.43 శాతం , ఓబీసీలు -- 15.79 శాతం మంది ఉన్నారు. ఇక కులం లేదని చెప్పిన వారు 4 శాతం ఉన్నట్టు అధికారులు తెలిపారు. అయితే సమగ్ర కులగణన సర్వే లెక్కల ప్రకారం బీసీ కులాలలో టాప్ 20 జనాభా ఉన్న సామాజిక వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. బీసీలలో ముదిరాజ్ సామాజికవర్గం 7.4 శాతం జనాభాతో మొదటి స్థానంలో ఉండగా, 0.2 శాతం జనాభాతో మేదరి సామాజికవర్గం 20వ స్థానంలో ఉంది.ఇక అత్యధిక జనాభా ఉన్న టాప్ 20 కులాల ఏవని చూసుకుంటే. బీసీల్లో ముదిరాజ్‌లే ఎక్కువ ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26 లక్షల 39 వేల మంది అంటే దీజ జనాభాలో 7.4శాతం ముదిరాజ్‌లు ఉన్నారు. ఆ తర్వాత స్థానం యాదవ, గొల్ల సామాజికవర్గానిని చెందిన 20 లక్షల 18 వేల



725 మంది ఉన్నారు. బీసీల్లో ఈ సమాజిక వర్గానికి చెందిన వారి సంఖ్య 5.7 శాతంగా ఉంది. ఇక బీసీల్లోని మరో కీలకమైన గౌడ కమ్యూనిటీ 3వ స్థానంలో ఉంది. ఈ కమ్యూనిటీలో సుమారు 16 లక్షల 30 వేల 187 మంది ఉన్నారు. తర్వాత మున్నూరు కాపు, 3.6 శాతంతో 13 లక్షల 75 వేల 18గా మంది ఉందగా. 11 లక్షల 82 వేల 252 మంది పద్మశాలి కుటుంబాల నుంచి ఉన్నారు.ఇక.. రజకులు 9 లక్షల 95 వేల 972 మంది ఉంటే.. కురుమ, కురుబ సామాజికవర్గం వారు 7 లక్షల 95 వేల 822 మంది ఉన్నారు. ఒడ్డు , వడ్డెర కమ్యూనిటీ 6 లక్షల 43 వేలు ఉంటే అగ్నికుల క్షత్రియ వర్గానికి చెందిన వారు 5లక్షల 27 వేలు మంది ఉన్నారు. ఇక నాయి బ్రాహ్మణులు 4లక్షల 33 వేల మంది, కుమ్మర సమాజిక వర్గానికి చెందిన వారు 4 లక్షల 31 వేల మంది ఉన్నారు. అలాగే వడ్రంగి వాళ్లు 4 లక్షల 7వేల మంది, వాల్మీకి, బోయ సమాజిక వర్గానికి చెందిన వారు 3లక్షల 59 వేల మంది ఉన్నారు. అలాగే దూదేకుల వారు , 2లక్షల 69 వేలు , స్వర్ణకార వారు 2 లక్షల 48 వేలు, పెరిక వారు 2 లక్షల 30 వేలు, కమ్మరి వారు 1 లక్ష 65 వేలు, ఉప్పర వారు 1 లక్ష 24 వేలు, గంగి రెద్దుల వారు 92 వేల మంది, మేదరి సామాజిక వర్గానికి చెందిన వారు 77 వేల మంది ఉన్నారు.ఇక సమగ్ర కులగణన సర్వే నివేదిక ప్రకారం మొత్తం జనాభాలో 10.3 శాతం జనాభా అంటే 36 లక్షల 57 వేలు మందితో మాదిగ సామాజికవర్గం టాప్ ప్లేస్‌లో ఉండగా. రెండో ప్లేస్‌లో ముదిరాజ్‌లు, మూడవ స్లేప్‌లో 3వ ప్లేస్‌లో లంబాడీ/బంజారా వాళ్లు ఉన్నారు. ఇక 4వ స్థానంలో యాదవులు, 5వ స్థానంలో తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఇక చివరగా 1.1 శాతం జనాభాతో గోండ్ సామాజికవర్గం 20వ స్థానంలో ఉంది.

# పెట్టుబడులు పెట్టండి

## అమెరికా పారిశ్రామికవేత్తలకు



**హైదరాబాద్, ఏప్రిల్ 16:** అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో మంత్రి శ్రీధర్ బాబు ((గురువారం) సమావేశమయ్యారు. తెలం గాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారి( శామికవేత్తలను ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఎ?,షియల్ ఇంటెలిజెన్స్ , సైబర్ సెక్యూరిటీ రంగా ల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. ద్వారా 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహా త్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు.ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్‌ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.

# పార్లమెంట్ సాక్షిగా

## తెలంగాణకు అవమానం జరిగింది



**హైదరాబాద్ :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్న ం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యా నించారు. 'తెలంగాణ డీఎన్ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందిం చడం లేదు? తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి(అసభ్య పదజాలం వాడుతూ). తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.మరోవైపు.. తెలంగాణపై తేజస్వి సూర్య దాడిని బీఆర్ఎస్ కూడా ఖండిం చింది. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగానికి అవమానం జరిగిందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. తెలంగాణ ఎంపీలకు పౌరుషం ఉందా అని ప్రశ్నిస్తూ.. రాష్ట్రాన్ని అవమానిస్తుంటే ఢిల్లీలో ఊడిగం చేస్తున్నారా అని మండిపడ్డారు. 'ఢిల్లీలో డప్పు కొట్టే ఎంపీలకు తెలంగాణ ఆత్మ గౌరవం పట్టదా? తేజస్వి సూర్య అజ్ఞాన సూర్యుడు. బలిదానాల చరిత్ర తెలంగాణ.. అది నీ బుర్రకెక్కితేనే నోరు తెరువు. మొరిగే ఎంపీలని ఆపండి.. లేదంటే తెలంగాణ గడ్డపై బీజేపీకి అడుగుపెట్టే అర్హత లేదు' అని సూర్య ప్రసంగంపై ఘాటుగా స్పందించారు శ్రవణ్.అటు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా ఎంపీ తేజస్వి వ్యాఖ్యలపై మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా రాష్ట్రానికి అవమానం జరిగిందని.. తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ సూర్య క్షమా పణలు చెప్పాలని హరీశ్ డిమాండ్ చేశారు.

## ఈ రాజ్యాంగ సవరణ బిల్లు

# దేశ చరిత్రలోనే గొప్పది



**న్యూ ఢిల్లీ :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు.ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు' పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు.అన్ని పార్టీలు మద్దతివ్వండి.. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే. వారు తమ హక్కుల కోసం 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. తమ శక్తి నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ బిల్లు వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఈ విషయంలో రాజకీయం చేయొద్దు. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.

## చెల్పూర్ కేటీపీపీ ప్లాంట్‌లో

# అగ్నిప్రమాదం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా:** చెల్పూర్ కేటీపీపీ (కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్)లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్లాంట్ ఆవరణలో నిల్వ ఉంచిన రిజెక్ట్ కోల్ నిల్వల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రత కారణంగా బొగ్గు నిల్వల్లో వేడి పెరిగి ఈ మంటలు అంటుకున్నట్లు ప్రాథమి కంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో కిలోమీ టర్ల మేరకు నల్లని పొగ వ్యాపించింది, దీంతో పరిసర ప్రాంతాల ప్రజల్లో భయాం దోళన నెలకొంది.సమా చారం అందుకున్న వెంటనే ప్లాంట్ అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు లోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. పరిస్థితిని కంట్రోల్‌లోకి తెచ్చేందుకు అధికా రులు సమన్వయంతో పని చేస్తున్నారు. ఈ ఘటన కారణంగా విద్యుత్ ఉత్పత్తికి ఎలాం టి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# భగ్గుమంటున్న సూర్యుడు



ఏప్రిల్ నెలలోనే నిప్పులు చెరిగే ఎండలు జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. హైదరాబా ద్ సహా రాష్ట్రంలోని పలు నగరాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 నుంచి 44 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. బుధవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. అత్యధికంగా వరంగల్ జిల్లాలో 44 డిగ్రీలు నిర్మల్ జిల్లా తానూరులో 43.5 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో 43.5 డిగ్రీలు నమోదయ్యాయి. ఇక రాబోయే రోజుల్లో ఈ ఉష్ణగ్రోతలు మరింత పెరిగే అవకాశం ఉందని కొన్ని జిల్లాల్లో ప్రస్తుత ఉష్ణోగ్రతల కంటే 2 -3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.గురువారం కొన్ని జిల్లాలో అధిక రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోద వుతాయని. శుక్ర, శనివారాల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, గద్వాల, వనపర్తి జిల్లాలో అధిక ఉష్ణోగతలతో పాటు తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ జిల్లాల్లో సుమారు 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని పేర్కొంది.ఇక ఏపీలో మరో రెండు రోజుల పాటు భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతాయిని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ, రేపు పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల మధ్యకు చేరే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని పేర్కొంది. బుధవారం 275 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్ర తలు నమోదయ్యాయని.. గురువారం మన్యం, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో గరిష్ఠంగా 43-44 మధ్య ఉష్ణోగ్రతలు నమోదుకు అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలక ు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# తెలంగాణను పాకిస్థాన్‌తో పోల్చుతారా

## తేజస్వి సూర్యపై హరీష్ రావు ఫైర్!



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్య లపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. పార్లమెంట్‌లో కూర్చుని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడటం దుర్మార్గమని ఆయన ధ్వజమె త్తారు. వేలాది మంది యువత త్యాగాలు, దశాబ్దాల పోరాటం వల్ల సిద్ధించిన తెలంగాణన ు ఒక విద్వేషపూరిత విభజనతో పోల్చడం అమరుల త్యాగాలను అవమానించ డమేనని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ ద్వంద్వ నీతిని ప్రశ్నించిన హరీష్:తెలంగాణ ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా జరిగిందని, ఈ ప్రక్రియను విమర్శించే నైతిక హక్కు బీజేపీకి లేదని హరీష్ రావు స్పష్టం చేశారు. "ఒకవేళ తెలంగాణ ఏర్పాటును ఇండియా-పాకిస్థాన్ విభజనతో పోల్చితే, మరి ఆనాడు పార్లమెంట్‌లో విభజన బిల్లుకు బీజేపీ ఎందుకు మద్దతు ఇచ్చింది?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోడీ నుంచి సాధారణ ఎంపీల వరకు అందరూ తెల ంగాణపై విషం చిమ్మడమే పనిగా పెట్టు కున్నారని, దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలా ంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

# గ్రేటర్‌లో 41 మంది ఎమ్మెల్యేలు!

## డీలిమిటేషన్‌తో మారనున్న రాజకీయ ముఖచిత్రం



**హైదరాబాద్ :** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన తెరమీదకు రావడంతో రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా ఆసక్తి పెరిగింది. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన పునర్విభజన జరుగు తుందని కేంద్రం స్పష్టం చేయడంతో ఎక్కడ ఏ నియోజకవర్గం ఏర్పడుతుందనే చర్చ ఊపందుకుంది. రాజకీయ వర్గాల మధ్య వాడివేడిగా ఈ అంశంపై చర్చ సాగుతోంది. మరోవైపు హైబ్రిడ్ పద్ధతిలో పునర్విభజన చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేస్తున్న విషయం విధితమే. హైదరాబాద్‌లో రోజురోజుకు జనాభా విస్తరించడంతో పునర్విభజనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల జనాభా ఎక్కువగా ఉంది. ఇక్కడ ఎక్కువ సీట్లు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లో దాదాపు 7 సెగ్మెంట్లు కొత్తగా వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు యోచిస్తున్నారు. లోక్‌సభ స్థానం పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇదీ పరిస్థితి : 2004 తర్వాత రాజధాని ప్రాంతం చాలా వేగంగా అభివృద్ధి చెందింది. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లాకు వలసొచ్చిన వారి సంఖ్య లక్షల్లోకి చేరింది. నగర శివారు ప్రాంతాలు కూడా భారీ ఎత్తున అభివృద్ధి చెందాయి. ప్రస్తుతం మెట్రో నగరంలో కలిసిపోయి సింగపూర్, మలేషియా తరహాలో ఆకాశహర్మ్యాలు ఆవిర్భవించాయి. మరోవైపు జనసాంద్రత కూడా భారీగా పెరిగింది.

# పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్థంభాల ఏర్పాటు..

**16వ వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని..**

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో వేసవికాలం ను దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థకు చేరుకున్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని స్థానిక వార్డు కౌన్సిలర్ అలుకురి పావని తెలిపారు.రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అడిగిన వెంబడే పాడుబడిపోయిన పాత స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారని, ఇందుకు వార్డు సభ్యుల తరఫున ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పైప్ లైన్ పనులు చేపట్టారని, త్వరలోనే మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి పదహారో వార్డును నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్ , మార్కెట్ డైరెక్టర్ ఉశాలం బిన్ ఉమర్, రామ్ నారాయణ, సయ్యద్ సలీం, తౌఫిక్ అహ్మద్, ఎజాస్ హుస్సేన్ , మందిపల్లి రాము, రాకేష్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# చర్ప భోజరావు కృషితోనే ఏటూరునాగారం కు బస్సు డిపో మంజూరు.

**- టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ దేవ నాయక్ వెల్లడి.**



ములుగు జిల్లా ఏప్రిల్ 16 న్యూస్

మాజీ ఎమ్మెల్యే ములుగు టైగర్ దివంగత నాయకుడు చర్ప భోజరావు కృషి తోనే 1996 లోనే ఏటూరునాగారం కు బస్సు డిపో మంజూరు చేసి నిర్మించారు అని కానీ అప్పుడు ఉన్న పరిస్థితి వల్ల వరంగల్ 2 బస్సు డిపో అని హన్మకొండ లో బస్సు డిపో ని నడిపించారు అని ములుగు నియోజకవర్గం లో బస్సు చూడని అనేక మారుమూల గ్రామాలకు కూడా బస్సు రవాణా సౌకర్యాలు కల్పించిన ప్రజలు మర్చిపోని గొప్ప నాయకుడు చర్ప భోజరావు అని ఆ తర్వాత ఎమ్మెల్యే గా అయినా వాళ్ళు చర్ప భోజరావు కు మంచి పేరు వస్తుంది అని బస్సు డిపో విషయం పట్టించుకోలేదు అని ఫోటో లకే పరిమితం అవుతున్నారు అని విమర్శలు సందించారు రాష్ట్రము లో బస్సు డిపో కూడా లేని జిల్లా గా ములుగు ఉంది అని ఇది నిజం గా సిగ్గు పడాల్సిన అని దేవా నాయక్ అన్నారు

# ఆర్టీజాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి : ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ కూనూరాజు శ్రీనివాసు

మన మహతి న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ విద్యుత్ ఆర్టీజాన్ ఉద్యోగుల సంయుక్త చర్య కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డివిజన్ కార్యాలయం ముందు కొనసాగుతున్న నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకొని మరింత ఉధృతమైంది. తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సంయుక్త చర్య కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ కూనూరాజు శ్రీనివాసు మాట్లాడుతూ.. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.


**న్యాయమైన డిమాండ్లు:**



ఆర్టీజాన్‌లను విద్యా అర్హతను బట్టి మార్పు చేయాలని, వారికి ఏపీఎస్ఈబీ సేవా నియమాలు అమలు చేయాలని, ఒకే సంస్థలో ఒకే సేవా నియమావళి అమలు చేయాలని, అన్మండ్స్‌ను సంస్థలో విలీనం చేయాలని, పీస్ రేట్ కార్మికులకు జీఓ నంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని నాయకులు హెచ్చరించారు.

# శ్రీ చైతన్య స్కూల్ లోటస్ బ్రాంచ్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

ప్రీ ప్రైమరీ విద్యార్థులు మొదటి తరగతిలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆత్మీయ స్వాగతంతో ప్రారంభమై. విద్యార్థులు అందమైన సంస్కృతిక ప్రదర్శనలతో కొనసాగింది. చిన్నారులు నృత్యాలు. రైమ్స్ మరియు ప్రసంగాలతో అందరినీ అలరించారు. గ్రాడ్యుయేషన్ దుస్తులలో చిన్నారులు ఎంతో ఆకర్షణీయంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. తల్లితండ్రులు పిల్లల విజయాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ , ప్రిన్సిపల్ శ్రీదేవి,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ కృష్ణ గౌతమి, పి పి టి ఇంచార్జ్ తస్వీర్, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.




# రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయండి : టిపిటిఎఫ్ పిలుపు

మన మహతి న్యూస్, ఇల్లందు

ఇల్లందు పెన్షనర్స్ ఆఫీస్‌లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఇల్లందు మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు బి వెంకట్రాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి రాజు, జిల్లా అధ్యక్షుడు జి హరిలాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాంబాబు మాట్లాడుతూ టిపిటిఎఫ్ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. సమాజంలో విద్యా అసమానతలను తొలగించి దేశ సమగ్ర అభివృద్ధి కోసం కామన్ స్కూల్ విధానం అమలు చేయాలని, అప్పుడు మాత్రమే అందరికీ ఉచిత, సమాన, నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలకు తగిన బడ్జెట్ కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. జాతీయ విద్యా విధానం 2020 ద్వారా కేంద్రం విద్యారంగాన్ని తమ ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తోందని, ఇది రాష్ట్రాల ప్రతిపత్తి, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. శాస్త్రీయమైన, నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలంటే సమాజం చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. అందువల్ల టిపిటిఎఫ్ నిర్వహిస్తున్న రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం రాష్ట్ర విద్యా సదస్సు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి, ఎస్ పూర్ణచంద్రరావు, పి







శ్రీనివాసరావు, సిహెచ్ రమేష్, పి సర్వేశ్వరరావు, జి సరళ, జి భాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.

# బలంగా ప్రతిఘటిస్తేనే సమస్యలు పరిష్కారం

**- దశల వారి ఉద్యమానికి చేయూత ఇవ్వండి**

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా

మక్తల్ నియోజకవర్గం. ఏప్రిల్ 17న తహసిల్దార్లకు టీజీఈ జెఎసి వినతి పత్రం ఏప్రిల్ 16 మక్తల్... పెండింగ్ సమస్యలపై ముక్తకంఠంతో బలంగా ప్రభుత్వంపై ప్రతిఘటిస్తేనే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరిస్తుందని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ అన్నారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్లకు సమస్యలు పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరుగుతుం దని ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# మంత్రి సహకారంతో తాగునీటి కోసం బోర్.డ్రిల్ ప్రారంభించిన నాయకులు.



మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

మాగనూరు మండలం...తాగు నీటి కోసం బోర్ డ్రిల్ చేసి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్మాగనూర్ మండలం తలంకేరి గ్రామంలో ఎస్ డిఎఫ్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ విధులనుంచి తాగునీటి కోసం పూజ చేసి బోర్ డ్రింక్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ మతి పోలమ్మ నర్సింలు శివరాం రెడ్డి కృష్ణమూర్తి, మొగులప్ప , వార్డ్ మెంబర్స్ బసవరాజ్, తయప్ప, కావాలి తాయప్ప, రామకృష్ణ, శివకుమార్, శీను, మారెప్ప , గ్రామస్తులు పాల్గొన్నారు..

# గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి: టిపిటిఎఫ్

**మన మహతి న్యూస్ పాల్వంచ**

పాల్వంచ మండలంలోని ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ సంఘం మండల సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు బర్మవత్ సూక్య అధ్యక్షత వహించారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి రామనాథం, జిల్లా సభ్యుడు చెన్నారావు పాల్గొన్నారు.

అతిథులుగా రాష్ట్ర విద్యా విభాగ బాధ్యుడు ఎం. రామాచారి, జిల్లా కార్యదర్శి ఉమాదేవి హాజరై ప్రసంగించారు. అలాగే మండల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు బర్మావత్ హరిసింగ్, భావుసింగ్, ధాకు, కాంతారావు, అనిత, సుమిత్ర, లక్ష్మణ్, సురేష్, బాబురావు, అర్జున్, సోమ్లా, కృష్ణమూర్తి, హేమ్లా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం. రామాచారి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పండిట్‌లు మరియు క్రీడ ఉపాధ్యాయులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గశీ .రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 'ఎర్రివే అలివే 'అవగాహన కార్యక్రమంలో భాగంగా మక్తల్ సర్కిల్ పరిధిలో డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం మక్తల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్, మాగనూర్, ఉట్కూర్, కృష్ణ ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## జిల్లా హాకీ కోచ్ ఇమామ్ కు కోచ్ బ్లేజర్ ను పంపించిన టీఎస్‌జెన్‌కో సీఎంఓ డా. జితేష్ వి.పాటిల్




**మన మహతి న్యూస్ కొత్తగూడెం** హాకీ కోచ్ ఇమామ్ కు టీఎస్‌జెన్‌కో సీఎంఓ డా. జితేష్ వి. పాటిల్ అందించిన బ్లేజర్‌పై కోచ్ స్పందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ అధికారి నుండి ఇలాంటి విలువైన బహుమతి అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా అనిపించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రోత్సాహం తనకు మరింత ఉత్తేజాన్ని కలిగించడంతో పాటు హాకీ రంగంలో మరింత కృషి చేసి మంచి ఫలితాలు సాధించాలని సంకల్పం బలపడిందన్నారు. అధికారుల ఆశీస్సులు, సహకారం తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయని చెప్పారు.ఇలాంటి ప్రోత్సాహం అందించిన డా. జితేష్ వి. పాటిల్‌కు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా పరిపాలన -- ప్రగతి ప్రణాళికతో ప్రతి ఇంటికి సంక్షేమం: టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి

- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి




**సంగారెడ్డి, ఏప్రిల్ 16,మన మహతి న్యూస్** :కంది మండలం రైతు వేదికలో గురువారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు వంటి పథకాల అమలు వివరాలను తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి కొత్త పథకాలపై అవగాహన కల్పించారు. కొందరు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా సంక్షేమ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు రైతు భరోసా, వ్యవసాయ యంత్రాల సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, వసతి గృహాల్లో పోషకాహారం అందిస్తున్నామని వివరించారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించామని, ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి గ్రామంలో పోలీస్ శాఖతో కలిసి కార్యక్రమాలు చేపట్టాలని సర్పంచులకు సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం సర్పంచుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సివిల్ సప్లైస్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, ఇప్పటికే 80 శాతం పూర్తయ్యిందన్నారు. రాబోయే రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, అందుకు సర్పంచులు, ఎస్‌హెచ్‌జీ మహిళలు సహకరించాలని కోరారు.ఈజీఎస్ కింద పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఐసీ జీఎం తుల్జా నాయక్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ రవికుమార్, ఎంపీఓ మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ ఈసీ సభ్యులు



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

కొత్తగూడెం లీగల్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రధాన జిల్లా స్పెషల్ న్యాయమూర్తి జి.ప్రేమలతను కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ముధల్కర్ సభ్యులతో పాటు ఈసీ మెంబర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు జడ్జి ఛాంబర్ లో జడ్జి జి.ప్రేమలతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సంధర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ముదల్కర్ మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తికి, న్యాయవాదులకు న్యాయవాదులందరం అన్ని విధాల సంపూర్ణ సహాయ,సహకారాలు అందిస్తామన్నారు.న్యాయవస్థ అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారు.న్యాయ వ్యవస్థకు,ప్రజలకు మధ్య మంచి వాతావరణం నెలకొనేలా అందరము కృషి చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు-1 షేక్ సాజహన్ పర్వీన్, ఉపాధ్యక్షులు -2 కాటూరి సంజీవ్ రావు,ప్రధాన కార్యదర్శి గడిపెల్లి మహేష్ జాయింట్ సెక్రటరీ గాడదాసు నాగరాజు,క్రీడల కార్యదర్శులు బానోత్ దేవదాసు,నకరాకంటి ఉమ, మహిళా ప్రతినిధి మల్లెల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులవుతున్న ఎన్.సీ.సీ. క్యాడెట్లకు ఘన వీడ్కోలు-శిక్షణ పూర్తిచేసుకుని లెఫ్టినెంట్ హోదా పొందిన ఏ.ఎన్.ఓ. అజయ్ కుమార్ కు సత్కారం.







**సంగారెడ్డి, ఏప్రిల్ 16,మన మహతి న్యూస్ :**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులవుతున్న ఎన్.సీ.సీ. క్యాడెట్లకు గురువారం హృదయపూర్వక వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడలు, ఎన్.సీ.సీ. డైరెక్టరేట్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో, గీతంతో పాటు, దేశానికి వారు అందించిన ఆదర్శప్రాయమైన సేవ, అంకితభావం, క్రమశిక్షణలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు పట్టభద్రులవుతున్న క్యాడెట్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్.సీ.సీ. శిక్షణ యొక్క నిజమైన విలువ కేవలం 'సి' సర్టిఫికేట్ సంపాదించడం వరకే పరిమితం కాదని చెప్పారు. 'ఇది మీకు స్థైర్యం, క్రమశిక్షణ, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని అందిస్తుంది. ఈ గుణాలే దేశానికి అర్థవంతంగా సేవ చేసేందుకు మీకు మార్గదర్శకంగా ఉంటాయి' అని అన్నారు.రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ గౌరవ అతిథులుగా హాజరై, పట్టభద్రులవుతున్న క్యాడెట్ల అంకితభావాన్ని, వారి సేవను ప్రశంసించారు.ఈ సందర్భంగా, అసోసియేట్ ఎన్.సీ.సీ. ఆఫీసర్ (ఏ.ఎన్.ఓ) లెఫ్టినెంట్ ఎస్. అజయ్ కుమార్ తన శిక్షణను విజయవంతంగా పూర్తిచేసి, లాంఛనంగా ఆ హోదాను స్వీకరించినందుకు అతిథులు ఆయనను అభినందించి, సత్కరించారు.ఈ కార్యక్రమంలో, పట్టభద్రులవుతున్న క్యాడెట్లు తమ ఎన్.సీ.సీ. ప్రస్థానం ఎంత గొప్పదో పంచుకోగా, జూనియర్ క్యాడెట్లు తమ కృతజ్ఞతలు, అభినందనలను తెలియజేశారు. పట్టభద్రులవుతున్న క్యాడెట్లకు జ్ఞాపికలను అందజేశారు.ఎన్.సీ.సీ. విజయాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రత్యేకంగా రూపొందించిన వీడియో, అలాగే మరపురాని క్షణాలను చిత్రీకరించిన ఆడియో-విజువల్ ప్రజెంటేషన్, ఈ కార్యక్రమానికి గత స్మృతులను జోడించాయి. క్యాడెట్లు ప్రదర్శించిన శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు, ఆసక్తికరమైన కార్యకలాపాలు ప్రేక్షకుల మన్ననలను పొందాయి.సీనియర్ క్యాడెట్ల వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. అనంతరం గ్రూపు ఫోటో, విందుతో ఈ చిరస్మరణీయ వేడుక ముగిసింది.

## తెలంగాణ రాష్ట్ర మాజీ సీ ఎం కె సి ఆర్ ప్రజలకు అందించిన సేవలు గురించి విజయాన్ని సేవలను ప్రతిబింబించేలా సింగర్ అశ్విని రాథోడ్ టీం అద్భుతమైన సాంగ్‌ను అందిస్తానని.




**ఫిబ్రవరి 16 న్యూస్ హైదరాబాద్**




తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ గురించి ప్రజలకు అందించిన సేవలు విజయాన్ని ప్రతి భీంబించేలా సింగర్ అశ్విని రాథోడ్ టీం అద్భుతమైన సాంగ్ను అందిస్తానని ఈ పాట విన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి మరియు జీవన్ రెడ్డి ఎంతో మెచ్చుకొని అభినందించారు
త్వరలోనే ఈ సాంగ్‌ను కె సి ఆర్ మరియు కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి అశ్విని రాథోడ్ ను మాజీ మంత్రి కేటీఆర్ మరియు మాజీ సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20న జగిత్యాల సభలో ఈ పాట ప్రారంభోత్సవం చూపిస్తామని ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి మరియు జీవన్ రెడ్డి అశ్విని రాథోడ్ టీంకు హామీ ఇవ్వడం జరిగింది కావున రాజేశ్వర్ రెడ్డి జీవన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్న అశ్విని రాథోడ్ ప్రజలందరూ ఏప్రిల్ 20వ తారీకు ఈ పాట తెలంగాణ సభలో మారుమోగిపోబోతోంది... సిద్ధంగా ఉండండి అని పిలుపునిచ్చిన సింగర్ అశ్విని రాథోడ్

## రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన - శాసనసభ్యులు కొలికపూడి

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ అమరావతి న్యూస్,ఏప్రిల్.17**




అమరావతి సచివాలయం నందు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తిరువూరు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు
ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గంలో నూతనంగా నిర్మాణం పూర్తిచేసుకున్నబస్టాండ్,సూర్య రెస్టారెంట్ రోడ్డు, అక్కపాలెం రోడ్డు,మరియు త్వరలో పూర్తికానున్నకోకిలంపాడు రోడ్డు,ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేయవలసిందిగా మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి ని ఆహ్వానించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఈ రోడ్లను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలియజేసిన శాసనసభ్యులు.ఈ పనులు పూర్తవడం వల్ల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని శాసనసభ్యులు పేర్కొన్నారు.అదేవిధంగా గంపలగూడెం మండలం వినగడప వద్ద కట్టలేరు వాగుపై నిర్మించనున్న బ్రిడ్జి గురించి మంత్రివర్యులతో చర్చించి,ఆ బ్రిడ్జి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు.
ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల అనేక గ్రామాలకు సంవత్సరమంతా సౌకర్యవంతమైన రాకపోకలు సాధ్యమవుతాయని తెలిపారు.
రాష్ట్రంలోనే తిరువూరు నియోజకవర్గానికి అత్యధికంగా రూ.55 కోట్లు రోడ్ల నిర్మాణానికి కేటాయించినందుకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తిరువూరు శాసనసభ్యులు ఈ నిధులతో నియోజకవర్గంలో అనేక కీలక రహదారులు అభివృద్ధి చెందుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని అన్నారు.
అభివృద్ధి పనులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తోందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం తమ లక్ష్యమని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు.
ఈ సమావేశంలో పట్టణ నాయకులు బొమ్మసాని మహేష్,డాక్టర్ సూరపనేని జయసింహా,హనుమంత్ శ్రీనివాసరావు,షేక్ హన్నీ,యాంద్రాతి రంజిత్, మురుగుల ప్రసాద్,దూపకుంట్ల రామకృష్ణ,నెల్లూరు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ చేపట్టిన - రెవెన్యూ డివిజనల్ అధికారి - ఏ.కుమార్

- హాయ్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు కోసం!
- ఒక గైన్కాలజిస్ట్ డాక్టర్ ను ఏర్పాటు చేయండి సార్!
- ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది లేరు!
- చాలా సిబ్బంది కొరత ఉంది ఉన్న వర్కర్స్ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు!
- తక్షణమే ప్రవేట్ స్వంత ఆస్పత్రి నడుపుతూ ప్రభుత్వాసుపత్రిలో!
- విధులు నిర్వహిస్తూ వ్యాపారాలు చేస్తున్న సూపర్నెంట్ ను తక్షణమే తొలగించి !
- ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రైవేట్ పరమైన వ్యాపారాలు లేని!
- సూపర్నెంట్ ను నియమించాలని - సామాజికవేత్త మెహర్ బాబా విజ్ఞప్తి చేశారు!





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.17**

ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి వైద్య సదుపాయాలు అందుతున్నాయో లేదో అని రోగులతో మాట్లాడి అడిగితెలుసుకున్న రెవెన్యూ డివిజనల్ అధికారి ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ప్రజలకు వచ్చే ఐవిఆర్ ఎస్ కాల్స్ పై వారికి అవగాహన కల్పించి వారి నుంచి ఫీడ్బ్యాక్ మంచిగా వచ్చేలాగా చూడాలని హాస్పిటల్ సూపర్నెంట్ కి సూచనలు ఇచ్చిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్!

ఈ సందర్భంగా పభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు కోసం ఒక ప్రత్యేక లేడీ గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించాలని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది లేరని ఉన్న సిబ్బంది పని ఎక్కువై ఇబ్బందులకు గురవుతున్నారని

అదేవిధంగా ప్రస్తుతం ఉన్న సూపర్నెంట్ ప్రైవేట్ పరంగా సొంత ఆసుపత్రి పెట్టుకొని కొంతమందిని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను ప్రవేట్ ఆసుపత్రికి మళ్లించుకొని అదేవిధంగా ఆయన సొంత ఆస్పత్రిలో చికిత్స చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రెస్ట్ తీసుకోవటానికి పేషెంట్లను ఉంచుతున్నట్లుగా కూడా ఆరోపణలు లేకపోలేదు ఈ విషయాలపై స్పందించి తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా తక్షణ చర్యలు తీసుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి విజ్ఞప్తి చేసినమానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా.

# తంగేళ్ల బీడు అక్రమ కట్టడాలపై అధికారుల తప్పుడు నివేదికపై - పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి

- గుడి అక్రమ నిర్మాణ ఫిర్యాదుపై తప్పుడు నివేదిక సృష్టించిన నగర పంచాయతీ కమిషనర్!
- ప్రస్తుతం తంగెళ్ల బీడు నందు ఎటువంటి గుడి నిర్మాణం!
- పునర్నిర్మాణం గానీ జరగటం లేదు అని తప్పుడు నివేదిక ఇచ్చిన నగర పంచాయతీ కమిషనర్!
- ఇంతకు పూర్వమే నిర్మించిన గుడి ఆకారం గల నిర్మాణం ఉన్నదంట?
- ఇంతకుముందు ఆ నిర్మాణం ఎవరు చేశారు ? నగర పంచాయతీ కమిషనర్ తేల్చాలి!
- ఆ స్థలము ఎవరికి చెందిందో తెలియ నందున మండల సర్వేర్! ద్వారా సర్వే చేయించి తదుపరి చర్యలు చేపడతామన్న మున్సిపల్ కమిషనర్!
- ఆ స్థలం ఎవరిదో తెలియకుండానే ఆ స్థలములో అక్రమ కట్టడాలు ఎలా కట్టనిస్తున్నారు?
- ఆ కడుతున్న అక్రమ కట్టడానికి నగర పంచాయతీ నుంచి అప్రూవల్ పర్మిషన్ ఇచ్చారా?
- త్వరలోనే అధికారుల తప్పుడు నివేదికను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారికి అందిస్తా!
- ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజిక వేత - మెహర్ బాబా!

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.17**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజవర్గంలో తిరువూరు నగర పంచాయతీ శివార్ తంగిళ్ళ బీడులో గత ప్రభుత్వాలు ఆ ఏరియా ప్రజల అవసరతల కోసం కేటాయించిన ప్రజా ప్రభుత్వ భూమిని 2016.లో కొందరు కబ్జా చేసి అక్కముగా గుడి నిర్మాణం చేపడితే అప్పటి తాసిల్దార్ వారి నేతృతంలో సామాజిక కార్యకర్తగా అక్రమ కట్టడాన్ని అడ్డుకున్న సామాజిక వేత మెహర్ బాబా మరలా ఇప్పుడు ఈ మంచి కూటమి ప్రభుత్వములో





కొంతమంది కూటమి ప్రభుత్వ నాయకుల కన్ను పేద ప్రజల స్థలం పై పడి ఆ స్థలములో ఒక గుడి నిర్మాణం చేపట్టారు.

ఆ అక్రమం నిర్మాణంపై సామాజిక కార్యకర్తగా,జర్నలిస్టుగా, మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్గా మానవ హక్కులను కాపాడే విధముగా మానవులకు నీడ లేకుండా అక్రమ కట్టడాలను కడుతున్న నేపథ్యంలో ఆ అక్రమ కట్టడాలపై మండల రెవెన్యూ తాసిల్దారు వారికి ఫిర్యాదు చేసిన మెహర్ బాబా.ఆ ఫిర్యాదును నగర పంచాయతీ కమీషనర్



కి ఫార్వర్డ్ చేసిన మండల తాసిల్దార్ఆ నేపథ్యంలో నగర పంచాయతీ కమిషనర్ మనోజ పరిశీలనలో భాగముగా ప్రస్తుతం తంగిళ్ళ బీడు నందు ఎటువంటి గుడి నిర్మాణం గానీ పునర్నిర్మాణం గానీ జరగటం లేదని ఆ స్థలమునందు ఇంతకు పూర్వమే నిర్మించిన గుడి ఆకారము గల నిర్మాణం ఉన్నదని ప్రస్తుతం ఆ స్థల స్థలమునందు ఎటువంటి పనులు జరగటం లేదని ఫిర్యాదులు తెలిపిన నగర పంచాయతీ కమిషనర్ మనోజ పై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారు పునర్ పరిశీలన జరిపి తప్పులు తడక నివేదిక ఇచ్చిన నగర పంచాయతీ కమిషనర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆ ఏరియాలో ఆ స్థలము ఎందుకు కేటాయించారు ? ఆ స్థలంలో ఒక వర్గం వారే గుడి కట్టుకోవడం ధర్మమేనా ? ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారు పునర్ పరిశీలన చేసి తప్పుడు నివేదికలను సృష్టిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఒక జర్నలిస్టుగా,ఒక సామాజిక వేతగా,మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ గా హక్కులను కాపాడే బాధ్యత ఉన్నందున ఈరోజు పై ఉన్నత అధికారులకు పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# బేగంపేట కిమ్స్ సన్‌షైన్‌లో మరో మైలురాయి - న్యూరోసర్జరీల్లో రోబోటిక్ మైక్రోస్కోప్ సేవలకు శ్రీకారం



శరీరంలో వ్యాధులు వచ్చే సందర్భాల్లో సర్జరీలు చేయాల్సి వస్తుంది. అయితే ఆపరేషన్ సమయంలో వైద్యులు చిన్నపాటి తప్పిదాలు చేసినా అది అనేక అనర్థాలకు దారి తీస్తుంది. అయితే ఈ సమస్యలను అధిగమించేందుకు ఆస్పత్రులు ఎప్పటికప్పుడు సాంకేతికతను వినియోగించుకుంటాయి. దీనిలో భాగంగా న్యూరోసర్జరీల్లో కీలకమైన రోబోటిక్ మైక్రోస్కోప్‌ను బేగంపేటలోని కిమ్స్ సన్?షైన్ ఆస్పత్రి అందుబాటులోకి తెచ్చింది.కీలక మైలురాయి : రోబోటిక్ సర్జరీలంటేనే ఖచ్చితత్వానికి పెట్టింది పేరు. అందులో మరింత ఆధునిక జైస్ కినెవో 900 రోబోటిక్ మైక్రోస్కోప్‌ను బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి అందుబాటులోకి తెచ్చింది. న్యూరోసర్జరీల్లో ఇది మరో కీలక మైలురాయి అని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గురవా రెడ్డి పేర్కొన్నారు. బేగంపేటలోని కిమ్స్ సన్?షైన్ ఆస్పత్రిలో ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ సి. హెచ్.గోపాల్?తో కలిసి ఆయన పాల్గొన్నారు.క్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సల్లో మెరుగైన ఫలితాలు : ఈ సందర్భంగా కిమ్స్ సన్?షైన్ ఆస్పత్రి ఎండీ డా. గురవారెడ్డి మాట్లాడారు. ఈ అత్యాధునిక పరికరంతో క్లిష్టమైన మెదడు, వెన్నెముక శస్త్రచికిత్సల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇలాంటి ఆధునిక రోబోటిక్ మైక్రోస్కోప్ దేశవ్యాప్తంగా కొద్ది కేంద్రాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు."బ్యూరో సైన్స్ డిపార్ట్‌మెంట్‌కి ఓ నూతనమైన రోబోటిక్? మైక్రోస్కోం అందుబాటులోకి వచ్చింది. దీనిని జైస్? సంస్థ రూపొందించింది. ఇలాంటి మైక్రోస్కోప్‌లు భారత్ మొత్తంలో 4 ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇది బ్రెయిన్? ట్యూమర్‌ను సేఫ్‌గా తీయటానికి బాగా ఉపయోగపడుతుంది. దీనివల్ల రోగుల భద్రత ఎక్కువగా ఉంటుంది. దీనిలో లాకింగ్? మెకానిజం ఉంటుంది. పైగా ఇది ఏ ఆపరేషన్ చేస్తుంది అనే విషయాలను పెద్ద స్క్రీన్?పై త్రీడీ యానిమేషన్‌లో కనిపిస్తుంది. బ్రెయిన్ ట్యూమర్? తీసే క్రమంలో సున్నితమైన ప్రాంతాల్లోనూ కచ్చితంగా పని పూర్తి చేస్తుంది" – డా.గురవా రెడ్డి, కిమ్స్ సన్?షైన్? ఆస్పత్రి ఎండీమరింత కచ్చితత్వంతో సులభంగా శస్త్రచికిత్సలు : కినెవో 900 రోబోటిక్స్ హై–డెఫినిషన్ ఇమేజింగ్ స్మార్ట్ ఫీచర్లను సమన్వయం చేసి శస్త్రచికిత్సల సమయంలో వైద్యులు మరింత కచ్చితత్వంతో సులభంగా శస్త్రచికిత్సలు చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. రోబోటిక్స్?గా పిలిచే ఈ యంత్రాన్ని బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకురావటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

బ్రెయిన్ ట్యూమర్లు తొలగించేందుకు ఇదే బెస్ట్ : గంటల తరబడి శస్త్రచికిత్సలు చేయాల్సిన వచ్చినప్పుడు ఈ రోబోటిక్ విధానంలో త్వరగా ఆపరేషన్? పూర్తి చేయవచ్చు అని గురవారెడ్డి తెలిపారు. ముఖ్యంగా వాస్క్యులర్ న్యూరోసర్జరీలో ఇది ఎక్కువగా ఉపయోగపడుతుందని చెప్పారు. బ్రెయిన్ ట్యూమర్లు తొలగించే సందర్భంలో పక్కన ఉండే మెదడు కణజాలం దెబ్బతినకుండా ఈ రోబోటిక్ సహాయంతో అత్యంత ఖచ్చితత్వంతో శస్త్రచికిత్స చేయవచ్చని వివరించారు.

"రోబోటిక్ సాయం లేకుండా ట్యూమర్?కు సంబంధించిన శస్త్రచికిత్సలు చేయకూడదు. వీటిని నిర్వహించే సమయంలో చిన్న తప్పు జరిగినా శరీరంలో కొన్ని భాగాలు దెబ్బతింటాయి. పెరాలసిస్ వంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. అయితే ఈ రోబోటిక్? సాయంతో వాటన్నింటినీ అధిగమించవచ్చు. దీని సాయంతో 90 శాతం సక్సస్ రేట్‌తో బ్రెయిన్ ట్యూమర్‌ను తొలగించ చేసే అవకాశం వచ్చింది" – డా.గురవా రెడ్డి, కిమ్స్ సన్?షైన్? ఆస్పత్రి ఎండీకిమ్ అంటేనే టెక్నాలజీ : టెక్నాలజీ పరంగా కిమ్స్ ఆస్పత్రులు? ఎప్పుడూ ముందంజలో ఉంటాయని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి ఎండీ డా.గురవా రెడ్డి పేర్కొన్నారు. తమకు 26 ఆస్పత్రులున్నాయని సంవత్సరానికి 10 నుంచి 15 రోబోలను కొంటున్నట్లు వెల్లడించారు. గత వారంలో స్పైన్ రోబో అందుబాటులోకి వచ్చిందని, ఇప్పుడు తాజాగా అందుబాటులోనికి తీసుకువచ్చింది న్యూరో సర్జికల్ రోబోట్ అని వివరించారు.

# సదాశివపేటలో తాగునీటి సమస్యల పరిష్కారానికి భారీ ప్రణాళిక.







**సంగారెడ్డి, ఏప్రిల్ 16,మన మహతి న్యూస్ :**

సదాశివపేట పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.పట్టణంలోని ప్రతి ఇంటికి ప్రతిరోజూ కనీసం గంటన్నర పాటు మంచినీళ్లు అందించేలా ప్రణాళిక రూపొందించాలని జగ్గారెడ్డి సూచించారు. సింగూరు డ్యామ్ నుంచి నేరుగా మంజీర నీటిని సరఫరా చేయడానికి ఇంటెక్ వెల్, ఫిల్టర్ బెడ్స్, నిల్వ ట్యాంకులు, కొత్త పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇంజనీరింగ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 60 వేల జనాభాకు రోజుకు 21 లక్షల గ్యాలెన్ల నీరు అవసరం ఉండగా, ప్రతిపాదిత కొత్త వాటర్ స్కీమ్ ద్వారా 52 లక్షల గ్యాలెన్ల నీరు అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.135 కోట్లు కాగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీసం 50 సంవత్సరాల వరకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా ప్రణాళిక ఉండాలని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.ఈ నెల 17న మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించి ప్రాజెక్టుపై చర్చించాలని, 18న ఎంపీ, ఎమ్మెల్యేల అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. అనంతరం 19న ప్రజల అభిప్రాయాలు తీసుకుని అవసరమైన మార్పులు చేసి అదే రోజు ఫైనల్ రిపోర్ట్ సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.ప్రాజెక్టు వ్యయం పెరిగినా ప్రజల అవసరాలకు అనుగుణంగా అమలు చేయడంలో వెనుకాడవద్దని జగ్గారెడ్డి, నిర్మల పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముందుగా తాగునీటి సమస్యను పరిష్కరించి, అనంతరం పేదలకు ప్లాట్లు, ప్రతి వార్డుకు రూ.8 కోట్ల అభివృద్ధి నిధులపై ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాటర్ స్కీమ్‌కు ఆమోదం వచ్చిన వెంటనే టెండర్లు పిలిచి, రెండు సంవత్సరాల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు.

# తెలంగాణలో 78 శాతం కుటుంబాల ఆదాయం రూ.లక్షలోపే..




తెలంగాణలో కొన్ని రోజుల క్రితం నిర్వహించిన కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నివేదికలో రాష్ట్రంలో కులాలకు సంబంధించిన సమగ్ర సమాచారం బయటికి వచ్చింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో మొత్తం 3.55 కోట్ల మంది ప్రజలు ఉన్నారని వెల్లడించింది. అంతేకాకుండా కులాలకు సంబంధించి కూడా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అదే సమయంలో విద్య, ఆర్థిక రంగాల్లో చాలా కుటుంబాలు వెనుకబడి ఉన్నాయని ఈ రిపోర్టు తెలిపింది. తెలంగాణలోని మొత్తం 242 కులాల్లో 135 కులాలు అత్యంత వెనుకబడినవిగా ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర జనాభాలోని 67 శాతం మంది ప్రజలు ఈ 135 కులాలకు చెందిన వారేనని వెల్లడైంది. ఇక రాష్ట్ర సగటు కంటే ఈ కులాలు ఎక్కువగా వెనుకబడి ఉండటం తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా మారింది.మరీ ముఖ్యంగా ఎస్టీల్లో 99 శాతం.. ఎస్సీల్లో 97 శాతం.. బీసీల్లో 71 శాతం మంది ప్రజలు.. తెలంగాణ రాష్ట్ర సగటు కంటే చాలా వెనుకబడి ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇక అగ్రవర్ణాలకు చెందిన 18 కులాలు రాష్ట్ర సగటు కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయని సీబీఐ ర్యాంకింగ్స్ చెబుతున్నాయి. ఇక రాష్ట్రంలోని 78.2 శాతం కుటుంబాల సంవత్సర ఆదాయం రూ.లక్ష కంటే తక్కువగానే ఉన్నట్లు ఈ నివేదిక విస్తుపోయే నిజాలను బహిర్గతపరిచింది. సామాజిక వర్గాల వారీగా చూస్తే.. అత్యధికంగా ఎస్టీల్లో 88.2 శాతం.. ఎస్సీల్లో 86.2 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గిపోతున్నాయని వెల్లడైంది.అదే ఉన్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఇక బీసీలు కూడా గం మంది అంటే 43.8 శాతం కుటుంబాలు మాత్రమే లక్ష కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగి ఉన్నాయని తేలింది. ఏడాదికి రూ.5 లక్షల కంటే అధిక ఆదాయం ఉన్నవారిలో అగ్రస్థానంలో 13.2 శాతంతో అగ్రవర్ణాలు ఉండగా.. ఎస్సీ, ఎస్టీలు కేవలం 2.1 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. ఆదాయపు పన్ను కడుతున్న వారిలో 23.5 శాతం మంది అగ్రవర్ణాలకు చెందిన ఎరే కావడం గమనార్హం.ప్రైవేటులో అగ్రవర్ణాల చదువులు.. ప్రభుత్వ బడుల్లో ఎస్సీ ఎస్టీలుసామాజిక వర్గాల మధ్య వ్యత్యాసాలు ద్యారంగంలో కూడా ఉన్నాయని ఈ నివేదిక తెలిపింది. అగ్రవర్ణాలకు చెందిన వారిలో 34 శాతం మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్నారు. అదే సమయంలో ఎస్సీల్లో 15 శాతం, ఎస్టీల్లో కేవలం 13 శాతం మంది మాత్రమే ప్రైవేటు బడుల్లో విద్యను అభ్యసిస్తున్నారు. డిప్లొమా అంతకంటే ఎక్కువ ఉన్నత విద్య చదువుతున్న వారిలో 57 శాతంతో అగ్రవర్ణాలు ముందుండగా.. 31 శాతంతో ఎస్టీలు వెనుకబడి ఉన్నారని వెల్లడైంది. ఇక ఇంగ్లీష్ మీడియం చదువుల్లోనూ 66 శాతంతో అగ్రవర్ణాలు ముందంజలో ఉండగా.. ఎస్టీలు 36 శాతానికే పరిమితమయ్యారు.

# తెలంగాణలో కులాంతర వివాహాలు – కొన్ని సామాజికవర్గాల్లో మారుతున్న ధోరణులు

**హైదరాబాద్, ఏప్రిల్ 16:** తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలు ఇంకా పరిమితంగానే ఉన్నప్పటికీ కొన్ని వర్గాల్లో మాత్రం మార్పు గణనీయంగా కనిపిస్తోంది. అయ్యంగార్లు, అయ్యర్లు వర్గంలోని 12 శాతం కుటుంబాల్లో కులాంతర వివాహాలు జరిగినట్లు సమగ్ర కుటుంబ సర్వే వివరాలు చెబుతున్నా యి. ఎస్సీ క్రిస్టియన్లు(9.9శాతం), రాజులు (8.7శాతం) కూడా ఈ దిశలో ముందంజలో ఉన్నారు. బీసీ-ఎ గంగిరెద్దులవారు, అగ్నికుల క్షత్రియులు, ఓసీ కాపులు, బ్రాహ్మణుల వంటి వర్గాల్లో కూడా ఈ ధోరణి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది.ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లో నివసించే వర్గాల్లో కుల పరిమితులు చాలా మేరకు తగ్గుతున్నాయి. మరోవైపు ఎస్టీ కొలాం(2.6 శాతం), బీసీ-డి మాలి(2.6శా తం), ఎస్టీ గోండ్లు(2.8శాతం) వంటి వర్గాల్లో కులాంతర వివాహాలు చాలా తక్కువగా నమోదు అయ్యాయి. వీటి వెనుక భౌగోళిక వేర్పాటు, సంప్రదాయాల ప్రభావం ముఖ్య కారణాలుగా చెబుతున్నారు. ఆర్థికంగా బలమైన వర్గాలైన ఓసీ వెలమలు(5.1శాతం), రెడ్లలో(4.4శాతం) కూడా కులాంతర వివాహాలు తక్కువగా జరిగాయిఆకస్మికంగా వచ్చే ఖర్చులతో అప్పులు : ఇది ఆర్థిక అభివృద్ధి ఉన్నా కుల ఆచారాలు ఇంకా బలంగానే ఉన్నాయనే అంశాలను సూచిస్తోంది. వివాహాలు లేదా వైద్య అవసరాల కోసం తీసుకునే అప్పులు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల చేస్తున్నాయి. ఆకస్మికంగా సంభవించే ఖర్చులు ఈ వర్గాలను అప్పుల బారిన పడేలా చేస్తున్నాయి. అలాగే అనధికార రుణదాతలపై ఆధారపడే పరిస్థితి కూడా ఈ వర్గాల్లో ఇప్పటికీ ఎక్కువగా ఉంది. బ్యాంకుల వంటి అధికారిక ఆర్థిక సంస్థల సేవలు వీరికి అందుబాటులో లేకపోవడాన్ని ఇది సూచిస్తోందని సమగ్ర సర్వేలో




తేలింది.విద్యాస్థాయిల్లో అసమానతలు : రాష్ట్ర జనాభాలో 90 శాతంగా ఉంటూ ఒక్కొక్కటి 50,000 కంటే ఎక్కువ జనాభా కలిగిన 56 ప్రధాన కులాల విద్యా స్థాయుల్లో అసమానతలున్నాయని రాష్ట్ర ప్రభుత్వ నివేదిక వెల్లడించింది. ఓసీ(అప్పర్ క్యాస్ట్)ల్లో అందరి కంటే ఎక్కువగా జైనుల్లోనే విద్యాపరంగా అత్యంత వెనుకబాటుతనం ఉందని వెల్లడించింది. బీసీల్లోని బీసీ-ఏలో వడ్డెరలు విద్యాపరంగా అత్యంత వెనుకబడిన వర్గంగా చివరి స్థానంలో ఉండటం గమనార్హం. ఓసీలైన రెడ్లు విద్యాసాధనలో బీసీ-సీలోని దళిత క్రైస్తవులు, బీసీ-బీలోని కంసాలి వంటి కొన్ని వెనుకబడిన తరగతుల వర్గాలతో సమానంగా ఉండటం విశేషం. ఓసీ ముస్లింలు విద్యాపరంగా కొంత వెనుకంజలో ఉన్నారు. వీరు అనేక బీసీ గ్రూపుల కంటే దిగువ స్థాయిలో ఉన్నారు. బీసీ-ఏలోని వాల్మీకులు, పిచ్చిగుంట్ల, బీసీ-ఇలోని ఖురేషి ముస్లింలు, బీసీ-బీలోని ఆరె మరాఠి, బీసీ-డీలోని మాలిలు, బీసీ-ఏలోని అగ్నికులక్షత్రియ, ముదిరాజ్ కులాలు మెజారిటీ షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కంటే విద్యాపరంగా వెనుకబడి ఉన్నారు. ఆర్యవైశ్యులు, వెలమలు, బ్రాహ్మణుల్లో 37 శాతం : తెలంగాణలో డిప్లొమా, అంతకంటే ఎక్కువ ఉన్నతవిద్య చదివిన వారి సగటు 36.3 శాతంగా ఉంది. ఉన్నత విద్యాసాధనలో అగ్రస్థానంలో ఉన్న కులానికి, అట్టడుగున ఉన్న కులానికి మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా స్పష్టంగా ఉంది. ఎస్టీ కొలాం వర్గంలో కేవలం 4.4 శాతం మంది మాత్రమే డిప్లొమా లేదా అంతకంటే ఎక్కువ చదువును కలిగి ఉన్నారు. ఓసీలైన ఆర్యవైశ్యులు(కోమటి), వెలమలు, బ్రాహ్మణుల్లో అత్యధికంగా 37 శాతం మంది ఈ స్థాయి విద్య అభ్యసించారు. ఇది రాష్ట్ర సగటు కంటే దాదాపు రెట్టింపుగా ఉంది. విద్య విషయంలో ఎస్సీ గోండ్లు, బీసీ-డీ మాలిలు, బీసీ-ఇ ఖురేషి ముస్లింలు, బీసీ-ఏ వడ్డెర, వాల్మీకులు, బీసీ-ఇ షేక్ ముస్లింలు, ఎస్సీ మాదాసీలు, ఓసీ ముస్లింలు, అత్యంత వెనుకబడి ఉన్నారు. మరోవైపు చాలా వరకు ఓసీ కులాలతో పాటు సరిసమానంగా బీసీలు, క్రిస్టియన్లు, బీసీ-బీ పద్మశాలీలు, కంసాలి, పెరిక వంటి బీసీ కులాలు ఉన్నత విద్యలో మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నాయి.

ఇంగ్లీష్? మీడియంలో : తెలంగాణలోని 56 ప్రధాన కులాలను పరిశీలిస్తే, ప్రతి కులం నుంచి 30 ఏళ్లలోపు ఉన్నవారిలో సగటున 47 శాతం మంది ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నారు. ఓసీల్లో బ్రాహ్మణులు, ఆర్యవైశ్యుల్లో ఇది 72 శాతం ఉండగా, ఎస్టీలైన కొలాం సామాజిక వర్గంలో కేవలం 11 శాతం మాత్రమే ఉంది. ఎస్సీ మాలల శాతం రాష్ట్ర సగటుతో సమానంగా ఉండగా, మెజారిటీ ఎస్సీ, ఎస్టీ కులాలు 47 శాతం సగటు కంటే తక్కువగానే ఉన్నాయి. ప్రతి కులం నుంచి సగటున 9.8 శాతం మంది పిల్లలు ప్రైవేటు లేదా ప్రభుత్వేతర స్కూళ్లకే వెళ్తున్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గంలో 38 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళు ్తండగా, ఎస్సీ కొలాంలలో కేవలం 1 శాతం మందికే ఈ అవకాశం అందుబాటులో ఉంది.

కార్లలో 16.40 శాతంతో బ్రాహ్మణులే : అత్యధికంగా 16.40 శాతం బ్రాహ్మణుల ఇళ్లలో సొంత కార్లు ఉన్నాయి. ఓసీల వద్ద ఓబీసీల కంటే మూడు రెట్లు, ఎస్సీలు, ఎస్టీల కంటే ఐదు రెట్లు అధికంగా కార్లు కలిగి ఉన్నారు. రాష్ట్రంలో సగటున 3.20 శాతం కుటుంబాలకు సొంత కార్లున్నాయి. అత్యధిక శాతం బ్రాహ్మణ కుటుంబాలకు ఉండగా ఆ తర్వాత రాజులు, కమ్మలు, కాపులు, వైశ్యులు, వెలమలు, జైన్ల కుటుంబాల వారే ఎక్కువగా ఉన్నారు. బీసీ-సి క్రిస్టియన్లు, బీసీ-బిలోని కంసాలి కుటుంబాల్లో కూడా సగటు, అంతకంటే ఎక్కువగా కార్లు ఉన్నాయని తెలిసింది. అతి తక్కువగా ఎస్టీ కొలాంలో 0.2 శాతం కుటుంబాల్లో మాత్రమే కార్లు ఉన్నాయి.

# బీసీలు చట్టసభల్లో ఉన్నపుడే వారికి న్యాయం జరుగుతుంది: శ్రీనివాస్ గౌడ్



**ఢిల్లీ, ఏప్రిల్ 16:** తెలంగాణలో నిర్వహించిన కుల గణన గణాంకాలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. బీసీల అసలు జనాభాను ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపిస్తున్నారని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 61 శాతం వరకు ఉన్న బీసీ జనాభాను తక్కువగా చూపిస్తూ వాస్తవాలను వక్రీకరించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ను ఇప్పటివరకు అమలు చేయలేదని, కులాల వారీగా ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోలేదని మండిపడ్డా రు.బీసీలకు తగిన రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటా యించకుండా కేవలం పదవులు ఇస్తున్నా మంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీ కుటుంబాల వివరాలు సరిగ్గా సేకరించలేదనే కారణంతోనే తెలంగాణలో కుల గణన వివరాలు బయటపెట్టారని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ గణాంకాలు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించడం లేదని స్పష్టం చేశారు.బీసీలకు న్యాయం జరగాలంటే ముం దుగా కామారెడ్డి డిక్లరేషన్ను పూర్తిగా అమలు చేయాల్సిందేనని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపి ంచారు. చట్టసభల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని, బీసీలు చట్టసభల్లో ప్రాతినిధ్యం పొందినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో 56 శాతం పైగా ఉన్న బీసీ జనాభాకు తగిన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు.

# రేవంత్ ట్రాప్‌లో సౌత్ ప్రజలు పడరు



**హైదరాబాద్, ఏప్రిల్ 16:** కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు (ఆరోపించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోం దన్నారు. గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస ్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు.రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లా డుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీఅధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు.

# డ్యూటీలో చేరకుంటే డిస్మిస్.. ఆర్టిజన్ల సమ్మెపై ట్రాన్స్‌కో ఉత్తర్వులు

**హైదరాబాద్, ఏప్రిల్ 16:** తెలంగాణ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు (ఆర్టిజన్లు) చేపట్టిన సమ్మె తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తోంది. గత కొన్ని రోజులుగా తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టిజన్లు నిరసనలు తెలుపుతున్నారు. ఎక్కడికక్కడ విధులు బహిష్కరించి ఆందోళనలు చేపడుతున్నారు. విద్యుత్ ఉద్యోగులతో సమానంగా హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సమ్మెకు దిగిన ఆర్టిజన్లపై విద్యుత్ యంత్రాంగం సీరియస్ యాక్షన్ తీసుకునేందుకు రెడీ అయింది. సమ్మెను వెంటనే విరమించి ఉదయం 11 గంటలలోగా విధుల్లో రిపోర్ట్ చేయాలని.. లేనిపక్షంలో వారిని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించినట్లుగానే పరిగణిస్తామని ట్రాన్స్‌కో బుధవారం రాత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.విద్యుత్ సరఫరా అనేది అత్యంత కీలకమైన నిత్యావసర సేవ అని ప్రభుత్వం



గుర్తు చేసింది. టెస్మా చట్టం పరిధిలోకి వచ్చే ఏ రంగంలోనైనా సమ్మెలు చేయడం లేదా విధులకు ఆటంకం కలిగించడం చట్టరీత్యా నేరమని చెప్పింది. టెస్మా అమలులో ఉన్న సమయంలో సమ్మెకు పిలుపునివ్వడం అక్రమమని ట్రాన్స్‌కో స్పష్టం చేసింది. వినియోగదారులకు, ముఖ్యంగా వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడటం ప్రభుత్వ ప్రాధాన్యత అని దీనిని అడ్డుకునే ఏ చర్యలనైనా సహించే ప్రసక్తే లేదని యంత్రాంగం హెచ్చరించింది.తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల ఐక్య కార్యాచరణ సమితి తమ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పారిశ్రామిక ట్రైబ్యునల్‌లో కేసు దాఖలు చేసింది. న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతున్న సమ్మెకు వెళ్లడం పారిశ్రామిక వివాదాల చట్టం, ఇతర సేవా నిబంధనలకు విరుద్ధమని ట్రాన్స్‌కో వివరించింది. కోర్టులో సమస్య ఉన్నప్పుడు చర్చల ద్వారా లేదా తీర్పు ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టేలా సమ్మె చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొంది. గడువు ముగిసిన తర్వాత కూడా విధుల్లో చేరని వారి స్థానంలో కొత్తవారిని నియమించుకోవడానికి లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం వెనకాడబోదని చెప్పింది. ఆర్టిజన్ల భవితవ్యం ఇప్పుడు వారు తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది.

# హైదరాబాద్ శివారులో అంతర్జాతీయ పండ్ల మార్కెట్.. త్వరలోనే టెండర్లు, మంత్రి కీలక ప్రకటన

**హైదరాబాద్** :శివారు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ పండ్ల మార్కె ట్ ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ మార్కెట్ హబ్‌గా అవతరించడానికి రెడీ అవుతోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన క్షేత్రస్థాయి సర్వే పనులు విజయవంతంగా పూర్తి కావడంతో.. పనుల నిర్మాణానికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలుస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. 200 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో సుమారు రూ. 1000 కోట్ల అంచనా వ్యయంతో వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ గ్లోబల్ గ్రీన్ మార్కెట్ కేవలం పండ్లకే కాకుండా పూలు, డ్రై ఫ్రూట్స్, పాల ఉత్పత్తులు, సీఫుడ్స్ వంటి వాటిని ఎక్స్‌పోర్టు చేయనున్నాయి.ఈ మార్కెట్ ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు కానున్నాయి. ఎగుమతులకు వీలుగా అంతర్జాతీయ



ప్రమాణాలతో కూడిన క్వాలిటీ టెస్టింగ్ లాబొరేటరీలు, సుమారు 400 రిటైల్ అవుట్‌లెట్లు, 4 భారీ వేలం హాళ్లు నిర్మించనున్నారు. పండ్లు దెబ్బతినకుండా ఉండేలా అత్యాధునిక కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు ఉంటాయని మంత్రి తుమ్మల వెల్లడించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉండటం వల్ల రవాణా సౌకర్యం ఈ మార్కెట్‌కు అతిపెద్ద బలమని చెప్పారు. కొత్తపేట మార్కెట్ తరలింపు తర్వాత ప్రస్తుతం బాటసింగారంలో కొనసాగుతున్న తాత్కాలిక వ్యాపార కార్యకలాపాలన్నీ.. కోహెడ పనులు పూర్తికాగానే ఇక్కడికి షిఫ్ట్ కానున్నట్లు చెప్పారు. దీనివల్ల దళారీల ప్రమేయం తగ్గి రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా..దీనివల్ల దళారీదీనివల్ల దళారీల ప్రమేయం తగ్గి ల ప్రమేయం తగ్గి రోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు.క ొనుగోలు కేంద్రాల్లో వసతులుఇక తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. టార్పాలిన్‌లు, తేమ శాతం కొలిచే పరికరాలు, క్లీనింగ్ డ్రైయర్ల వంటి సామగ్రిని సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఉత్పత్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో జీరో బిజినెస్ చేసేవారి లైసెన్స్‌లను రద్దు చేయాలన్నారు. ఇలా వ్యాపారం చేయటానికి ఎవరైనా అధికారులు సహకరిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో మొక్కజొన్నలను విక్రయించే రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తామని స్పష్టం చేశారు. యార్డుల్లో రైతుల సౌకర్యార్థం చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఇతర శాఖల నుంచి ఇంజినీరింగ్ అధికారులను డిప్యుటేషన్‌పై తీసుకోవాని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

# ఆస్తి కోసం కన్న కొడుకులను చంపాలని తండ్రి పన్నాగం

**జనగామ, ఏప్రిల్ 16:** ఆస్తి కోసం కన్న బిడ్డలనే చంపాలనుకున్నాడు ఓ కసాయి తండ్రి. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం పొట్టిగుబ్బడితండా గ్రామంలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. కన్న కొడుకులను బిస్కెట్‌లో విషం కలిపి చంపాలని తండ్రి సుపారీ ఇవ్వడం కలకలం రేపింది. 2016 సంవత్సరంలో బానోతు శ్రీనివాస్, అనితలు వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు. కుటుంబ కలహాల నేపథ్యంలో శ్రీనివాస్ వేరే గ్రామానికి చెందిన మూడవత్ మమతను రెండో వివాహం చేసుకున్నాడు. 20 గుంటల భూమి కుమారుల పేరు మీద ఉండటాన్ని తండ్రి జీర్ణించుకోలేకపోయాడు.ఆస్తి సొంతం చేసుకోవాలనే ఉద్దేశంతో శ్రీనివాస్ తన రెండవ భార్య మమతతో కలిసి పన్నాగం పన్నాడు. కుమారులకు బిస్కెట్‌లో విషం కలిపి ఇచ్చి చంపాలని నిర్ణయించి.. అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తికి సుపారీ ఇచ్చాడు.




సుపారీ తీసుకున్న వ్యక్తి భయపడి గ్రామస్తులకు ఈ విషయాన్ని తెలిపాడు. గ్రామస్తులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్రీనివాస్, రెండో భార్యను పోలీసులు అదుపులోకి తీసుకుని జనగామ కోర్టులో హాజరుపరిచారు. వీరికి న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించింది. ఆస్తి కోసం కన్న తండ్రే కొడుకులను చంపాలని యత్నించడం స్థానికంగా సంచలనం సృష్టించింది.

# ఒక మంత్రికి 10 పర్సెంట్ అనే పేరుంది.


**హైదరాబాద్** :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేం అలసిపోయాం. మీరు పెట్టే అవమానం.. ఈ వ్యవస్థలో మాకు జరిగే అన్యాయాన్ని, అవమానాన్ని చక్కదిద్దే స్థితిలో మీరు లేరు. కారణమేంటో మీరే చెప్పాలి. దీని క్కారణమేంటి.. నీ వెనుక గుంతలు తవ్వుతున్నరు.. నల్లికుట్లోళ్లు ఎవరు ..? చెప్పమంటవా..? నీ గవర్నమెంట్ కూలిపోవడానికి చాలా సిద్ధంగా ఉంది. నువ్వు ఒక్కడివే పనిచేస్తే కుదరదు కదా.. వర్గీకరణ అయిన తర్వాత కూడా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సమావేశాలు పెడితే నువ్వేమైనా చేయగలిగావా...? అని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అసలు అవినీతి పరులను




ఒక్కన్నన్నా నువ్వు తీసేసినవా..? ఒక్కడి మీదనన్నా నువ్వు యాక్షన్ తీసుకున్నవా.. అసలు ఎవరు అవినీతి పరులు.. ఈ గుంతలు తవ్వేటోడు ఎవరు..? అవినీతిలో 10 శాతం అని పేరు పడ్డ మంత్రి ఎవరు..? అసలు నీ పార్టీ ఎట్లొస్తది. ఇంత బహిరంగ అవినీతి రాష్ట్రంలో ఏ మూలకెళ్లి ఎవరిని అడిగినా..

# బోడుప్పల్‌లో ఘోరం.. నాలుగేళ్ల చిన్నారికి యాసిడ్ తాగించిన పిన్ని!

**మేడ్చల్:** జిల్లాలోని బోడుప్పల్‌లో గుండెలు పసివాడి ప్రాణాల మీదకు తెచ్చింది ఓ మహిళ. తన కొడుకును ఇంట్లో సరిగ్గా చూడటం లేదనే అక్కసుతో, తోడికోడలి నాలుగేళ్ల కుమారుడికి కిరాతకంగా యాసిడ్ తాగించింది. ఈ దారుణ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేవలం కుటుంబంలో వివక్ష చూపుతున్నారనే చిన్న కారణంతో పసివాడిపై ఇంతటి అమానుషానికి ఒడిగట్టడం స్థానికంగా కలకలం రేపుతోంది.పోలీసుల కథనం ప్రకారం.. బోడుప్పల్ శ్రీనివాస కాలనీలో నివసించే పర్వతం సతీష్ కుమార్, అంజమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. వారంతా ఒకే ఇంట్లో కలిసి ఉంటున్నారు. అయితే, తన పెద్ద కొడుకు కుమారుడిపై (4) మామగారు ఎక్కువ ప్రేమ చూపిస్తున్నారని, తన బిడ్డను పట్టించుకోవడం లేదని చిన్న కోడలు మంజుల మనసులో కక్ష



పెంచుకుంది. ముఖ్యంగా మామగారు తన చేతిపై పెద్ద మనవడి పేరును పచ్చబొట్టుగా వేయించుకోవడంతో ఆమె ఓర్వలేకపోయింది. ఎలాగైనా ఆ పిల్లాడిని అడ్డుతొలగించుకోవాలని పథకం వేసింది.గతంలో కూడా ఆ పిల్లాడిని ఊపిరి ఆడకుండా చేయడం, మేడపై నుంచి కింద పడేయాలని చూడటం వంటి ప్రయత్నాలు చేసింది. అయితే కుటుంబ సభ్యులు గమనించడంతో అప్పట్లో ప్రమాదం తప్పింది. కానీ, ఈ నెల 9న ఎవరూ లేని సమయంలో పిల్లాడిని కిచెన్‌లోకి తీసుకెళ్లి, 'జ్యూస్ తాగితే చాక్లెట్ ఇస్తాను' అని నమ్మించి యాసిడ్ తాగించింది. పిల్లాడు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రులు వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com